క్లుప్తంగా

స్తంభించిన సిగ్నల్స్‌తో అవస్థలు

కొయ్యూరు: రెండు రోజులుగా బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోయాయి. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చింతలపూడి సమీపంలో గురువారం గోతులు తవ్వడంతో అండర్ గ్రౌండ్ కేబుల్ దెబ్బతింది. శుక్రవారం సాయంత్రం అయినా సరిచేయలేదు. దీంతో బీఎస్ఎన్ఎల్ బ్రాడ్‌బ్యాండ్ పనిచేయకపోవడడంతో బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, ఇతర అధికార కార్యాలయాల్లో నెట్ సేవలు నిలిచిపోయాయి. అత్యవసర సమాచారం పంపేందుకు అధికారులు నానా అవస్థలు పడ్డారు. ఇటు సెల్ వినియోగదారులు కూడా సిగ్నల్స్ లేక అవస్థలు పడుతున్నారు. నెలలో కనీసం వారమైనా సేవలు నిలిచిపోతున్నాయని పలువురు చెబుతున్నారు.

ఏజెన్సీలో మరిన్ని సేవలు



మాట్లాడుతున్న సుధాకర్ (మధ్యలో)

కొయ్యూరు: మండలంలోని రాజేంద్రపాలెం ప్రభుత్వ ఆస్పత్రిని ఆర్ట్ ఆఫ్ లివింగ్ అనుబంధ సంస్థ బ్యాక్ టు రూట్స్‌కు చెందిన డైరెక్టర్ వీరవల్లి సుధాకర్ శుక్రవారం సందర్శించారు. సంస్థ తరపున రెండేళ్ల క్రితం ఆస్పత్రికి అందించిన ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయా ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు బాగా పనిచేస్తున్నాయన్నారు. నాడు ఎందరో ప్రాణాలను కాపాడాయన్నారు.గిరిజనలకు సేవలు చేయడం ఆనందంగా ఉందన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. గిరిబాబు, వెంకటగిరి, రాజ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేష్, పక్కన తహసీల్దార్ వేణుగోపాల్

అరకులోయ రూరల్: వెనుకబడిన ఆదివాసీ గిరిజన తెగలకు (పీవీటీజీ) కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జన్‌మన్ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.2.3లక్షలు అందిస్తోందని ఎంపీడీవో వెంకటేష్, తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామస్థాయి పివీటీజీ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను గుర్తించాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లను ఆదేశించినట్టు తెలిపారు. మరిన్ని వివరాల కోసం గ్రామ సచివాలయంలో వివరాలు తెలుసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న దాతలు

అడ్డతీగల: పవనగిరి క్షేత్రంలోని వీరభద్రేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు.ఆలయ నిర్మాణ దాతలైన రాజమహేంద్రవరం వాస్తవ్యులు గొలగాని వెంకటరమణ దంపతులచే ఈ మేరకు భూమిపూజ కార్యక్రమాన్ని పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య చేయించారు. బ్రహ్మశ్రీ లంకా అయ్యప్పశర్మ పౌరోహిత్యంలో శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.

సందడిగా గార్డెన్ పార్టీ



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

జి.మాడుగుల: స్నేహబంధాలకు ప్రతీకగా వనభోజన కార్యక్రమం(గార్డెన్ పార్టీ) ఎంతగానో దోహదపడుతాయని ఎంఈవో సీహెచ్.బాబూరావుపడాల్, గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు. మండల కేంద్రంలో గల గురుకులం పాఠశాలలో శుక్రవారం వనభోజన కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అలరించాయి. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభిమాన ప్రభంజనం



సభా వేదిక సమీపంలో గ్రంథాలయం వద్ద జన సందోహం



సభకు తరలివచ్చిన జనం

- సామాజిక సాధికార బస్సు యాత్ర సక్సెస్
- తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు
- భారీగా బైక్ ర్యాలీ

హుకుంపేట: మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర సక్సెస్ అయింది. అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో జరిగిన సభకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వాహనాల్లో వందలాదిగా తరలివచ్చిన నాయకులతో హుకుంపేట రహదారులన్నీ కిటకిటలాడాయి.

సభా ప్రాంగణంలోని ప్రధాన వేదిక నలువైపులా రహదారులు జనంతో నిండిపోయాయి. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు తెలియజేసేందుకు శివారు గ్రామాల నుంచి గిరిజనం తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సభా వేదిక కిక్కిరిసింది. సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం కనిపించింది.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



గ్రామస్తులకు సంక్షేమ పథకాల వివరాలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



శబరి కొత్తగూడెంలో సంక్షేమ పథకాల లబ్ధిని గ్రామస్తులకు వివరిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

- గ్రామాల్లో గడపగడపకు విశేష స్పందన
- ఎమ్మెల్యే ధనలక్ష్మికి ఘన స్వాగతం

ఎటపాక: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి స్పష్టం చేశారు. మండలంలోని చోడవరంలో గ్రామ సచివాలయం నూతన భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం చోడవరం, గొమ్ముకొత్తగూడెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి అప్యాయంగా పలకరించి, సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ పేదల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో నవరత్నాల పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, మరలా జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని నేడు జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఎంపీపీ కాక కామేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉబ్బా సుస్మిత, సర్పంచ్‌లు పొడియం మణి, పండ కామేశ్వరావు, తహసీల్దార్ పృధ్వీ, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, ఎంపీటీసీలు వెంకటరామిరెడ్డి, అంజలి, బాలకృష్ణ, వెంకటరమణ,సచివాలయాల మండల కన్వీనర్ గోసు ప్రశాంత్,మాజీ ఎంపీటీసీ ఎలమోలు రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు తానికొండ వాసు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రిప్రగడ నర్సింహారావు, జిల్లా కార్యదర్శి దామెర్ల రేవతి, నాయకులు కృష్ణబాబు, రామారావు, వెంకట్, శివబాబు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శంకర్, అప్పలరెడ్డి , సచివాలయాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. కొండ్రాజుపేట సచివాలయం శబరి కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఒక్కో కుటుంబానికి ఈ నాలుగున్నరేళ్లలో ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. సచివాలయం పరిధిలో రూ. 7.58 కోట్లు లబ్ధి చేకూరిందని, అభివృద్ధి పనులకు రూ.1.50 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. 2024 నుంచి అవ్వా, తాతలకు పింఛన్ కానుక రూ.3000లు అందజేయనున్నట్టు చెప్పారు. గత టీడీపీ హయాంలో చంద్రబాబు ప్రభుత్వం ఒక్క సంక్షేమ పథకాన్ని అమలుచేసిన దాఖలా లేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక జగనన్న ప్రభుత్వం అన్ని వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు దీకొండ గంగాధర్, అరవా వెంకట్రామారావు, సర్పంచ్‌లు కట్టం లక్ష్మి, సున్నం అభిరామ్, కారం పార్వతి, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జాబాబు, సునీత, పాపారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు గృహాలు



మాట్లాడుతున్న ఎంపీడీవో , తహసీల్దార్

కొయ్యూరు: ఆదివాసీలకు కేంద్ర ప్రభుత్వ జన్‌మన్ కార్యక్రమం ద్వారా గృహాలు మంజూరు చేస్తోందని ఎంపీడీవో లాలం సీతయ్య, తహసీల్దార్ తిరుమలరావు చెప్పారు. వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పీవీటీజీలందరికీ ఆధార్ కార్డులు ఉండేలా చూస్తామని, బ్యాంకు ఖాతాలు తెరుస్తామన్నారు. ప్రతి కుటుంబానికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేస్తామని, అర్హులందరికీ గృహాలు మంజూరు చేస్తామన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లోని పీవీటీజీలను గుర్తించేందుకు జనవరి 4లోగా సర్వే చేపడుతామని, ఇందులో వలంటీర్లు, వీఆర్‌వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొంటారన్నారు.

గ్రామ వలంటీర్లపై తప్పుడు ప్రచారం తగదు



మాట్లాడుతున్న గ్రామ వలంటీర్ల సంఘ ప్రతినిధులు

గూడెంకొత్తవీధి: గ్రామ వలంటీర్లు సమ్మెబాట పడుతున్నారంటూ సామాజిక మాధ్యమాలు, కొన్ని ఎల్లోమీడియాలో వస్తున్న కథనాల్లో వాస్తవం లేదని మండల వలంటీర్ల సంఘం అధ్యక్షుడు సూరకత్తి సాయిపవన్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను సకాలంలో, సక్రమంగా అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న గ్రామ వలంటీర్ వ్యవస్థపై కక్షపూరితంగా కొందరూ సోషల్‌మీడియా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇటువంటి తప్పుడు కథనాలను ఎవరూ నమ్మవద్దని తామంతా ముఖ్యమంత్రి జగన్‌హన్‌రెడ్డి పై ఉన్న అభిమానంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు.

హోరాహోరీగా ఆటల పోటీలు



.పోటీలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ ఆనందరావు,సర్పంచ్ హరి



అడ్డతీగల కాలేజీ గ్రౌండ్‌లో క్రికెట్ మ్యాచ్ ఆడుతున్న యువత

దుంబ్రిగుడ/అడ్డతీగల: జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహవంతంగా పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం దుంబ్రిగుడలో జరిగిన ఆటల పోటీలను వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, సర్పంచ్ హరి ప్రరాంభించారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. నాయకుడు గోపి, పీడీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అడ్డతీగలలో 8 గ్రామ సచివాలయాల పరిధిలో అంశాల్లో 18 పోటీలు నిర్వహించినట్టు ఎంపీడీఓ బాపన్నదొర తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

అరకులోయ రూరల్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఏపీ టూరిజం ఆవరణలో కార్మికుల నిసన తెలిపారు. గతంలో అధికారులు హామీ ఇచ్చినా నేటి అమలుచేయకుండా నిర్లక్ష్యం సరికాదని ఏపీ టూరిజం కార్మికుల రాష్ట్ర అధ్యక్షుడు గంగరాజు తెలిపారు.

ఘనంగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం

అనకాపల్లి:స్థానిక గవరపాలెం శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆలయ 47వ వార్షికోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు 24 గంటల ఏకాహం ప్రారంభించారు. జై సంతోషిమాత జై అంటూ భజన చేశారు. కార్యక్రమంలో 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, ఆలయ అర్చకులు సరిపల్లి కామేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పీఎస్‌కే నాయుడు, పెతకంశెట్టి శ్రీనివాస్, విల్లూరి ప్రసాద్, కాండ్రేగుల సాంబ, చదరం వెంకటరావు, కొణతాల లక్ష్మి, సంధ్య, దాడి లక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు

రాజవొమ్మంగి: ఆర్టీసీ నిర్వహిస్తున్న లక్కీడిప్‌లో ఏలేశ్వరం – నర్సీపట్నం మధ్య ప్రయాణించిన ప్రయాణికులు బహుమతులు గెలుచుకున్నారు. ఆయా విజేతలకు ఆర్టీసీ అధికారులు శుక్రవారం కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు నారాయణ, చిన్నారావు, ప్రకాశరావులు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారు తాము తీసుకున్న టికెట్టు వెనుక ఫోన్ నంబర్ రాసి బస్సులో గల డిప్ బాక్స్‌లో వేయాలని సూచించారు. నెలకొకసారి డ్రా తీసి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు.

కనకదుర్గమ్మకు ఉయ్యాల సేవ



సేవలో పాల్గొన్న భక్తులు

అనకాపల్లి: స్థానిక గవరపాలెం గంగపరదేశమ్మ భవానీ భక్తుల ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి చండీయాగ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉత్సవంలో భాగంగా శుక్రవారం అమ్మవారికి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కాండ్రేగుల శ్రీరామ్ దంపతులు ఉయ్యాల సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులుగా అమ్మవారికి వివిధ రూపాల్లో పూజలు జరుపుతున్నామన్నారు.

పీవీటీజీలకు 'జన్‌మన్' ఫలాలు

- ఐటీడీఏ పీవోలు అభిషేక్, సూరజ్‌గనోరే, కావూరి చైతన్య



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో అభిషేక్



చింతూరు మండలం సుకుమామిడి గ్రామసభలో మాట్లాడుతున్న పీవో చైతన్య

పాడేరు: ఏజెన్సీలోని నిరుపేద కొండరెడ్డి గిరిజనులకు సొంతింటి కల సాకారం చేసేందుకు జన్‌మన్ పథకం ద్వారా యంత్రాంగం చర్యలు తీసుకుంది. ఈ మేరకు వారికి గృహాల మంజూరుతో పాటు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేస్తోంది. ఇందులో భాగంగా గిరిజన ప్రాంత కొండరెడ్డిలను గుర్తించేందుకు సర్వే చేపడుతున్నారు. కొండరెడ్డి గిరిజనుల సొంతింటి కల సాకారం కానుండడంతో ఆయా కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానమంత్రి జన్‌మన్ పథకం ఫలాలను పీవీటీజీ గిరిజనులకు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఐటీడీఏ పీవో అభిషేక్ సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో పీఎం జన్‌మన్ పథకం అమలుపై దిశానిర్దేశం చేశారు. పథకం విధి విధానాలపై అవగాహన కల్పించారు. పీజీటీజీ గ్రామాల్లో మౌలిక వసతులు సమకూర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తోందన్నారు.

అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పీవీటీజీలకు అవగాహన కల్పించాలని సూచించారు. అర్హత కలిగిన పీవీటీజీలకు ఆయుష్మాన్ భారత్ కార్డులు, పక్కా గృహాలు, జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు, ప్రతి కుటుంబానికి పూర్తి స్థాయిలో ఆధార్ కార్డులు, ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు, అటవీ హక్కు పత్రాలు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, డీఆర్వో వీవీ రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వీవీఎస్ శర్మ, ఐటీడీఏ ఏపీవో ఎ. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు గృహాలు

రంపచోడవరం: గ్రామాల్లో అర్హులైన కొండరెడ్డిలను గుర్తించి గృహాలు మంజూరు చేయనున్నట్టు ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే తెలిపారు. ఆయన శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో సర్వే నిర్వహించి, పీవీటీజీలను గుర్తించి, అర్హులైన వారికి గృహాలు, పథకాలు అందజేయనున్నట్టు పేర్కొన్నారు. గృహాల నిర్మాణానికి రూ.2.39లక్షలు అందజేయనున్నట్టు తెలిపారు. జనవరి 5వ తేదీలోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన వారు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

చింతూరు: ప్రధానమంత్రి జన్‌మన్ పథకం ద్వారా చింతూరు డివిజన్‌లోని కొండరెడ్లకు మౌలిక సౌకర్యాలు కల్పించనున్నట్లు చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య తెలిపారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చింతూరు, కూనవరం, వీఆర్ పురం మండలాల్లో 68 గామాల్లో 5,700 మంది కొండరెడ్లు వున్నారని ఆయన తెలిపారు. జన్‌మన్ పథకం కింద వీరికి పక్కాగృహాలతో పాటు తాగునీరు, విద్యుత్, వైద్యం, రహదారులు, సమాచార వ్యవస్థ కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆధార్, రేషన్, కుల ధ్రువీకరణ పత్రాలు సమకూర్చుటకు చర్యలు

మన్యంలో చాలా మంది కొండరెడ్డిలకు ఆధార్, రేషన్, ఉపాధి జాబ్‌కార్డులు, ఆభాకార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు లేవని, వీటిని సమకూర్చేందుకుగాను శుక్రవారం నుంచి మూడు మండలాల్లో గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నట్లు పీవో చైతన్య తెలిపారు. గ్రామసభల ద్వారా వారికి కావాల్సిన ధ్రువపత్రాలు త్వరితగతిన అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం 10 గ్రామసభలు నిర్వహించామన్నారు. ఏపీవో కంచర్ల సుజాత, ఎంపీడీవో రవిబాబు, ఏవో రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



లాగరాయిలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ పోషణ కిట్లు అందజేస్తున్న సిబ్బంది

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్‌లను సీడీపీవో దేవమణి శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషన్ రేషన్‌ను సజావుగా అందజేసేందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంది. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో పౌష్టికాహారం పంపిణీలో ఎటువంటి ఆటంకం తలెత్తకుండా మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది సహాయంతో గర్భిణులు, బాలింతలకు రేషన్ సరకులను అందజేశారు. మండలంలో 101 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, ఈనెల 22వ తేదీ నుంచి రెండవ విడత టీహెచ్‌ఆర్ పంపిణీలో భాగంగా 501 మంది గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ కిట్లు, 1268 మంది 7 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు చిన్నారులకు బాలామృతం, పాలు అందజేసినట్టు సీడీపీవో దేవమణి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 965 మంది ప్రీ స్కూల్ పిల్లలకు భోజనం కూడా అందజేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, ప్రభుత్వ అందిస్తున్న పోషకాహార కిట్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్లు, నేతలు

జి.మాడుగుల: మండలంలో పాలమామిడి పంచాయతీ పెదపాడు గ్రామంలో శుక్రవారం దైవసేవకుడు వంతాల కృష్ణారావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగ జరిగాయి. వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాంగి అంధ్రయ్య మాట్లాడుతూ క్రీస్తు జీవితం అనుసరణీయమని, ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చిన మహనీయుడన్నారు. పాస్టర్ కృష్ణారావు సువార్త కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రశాంత్, సోమలింగం, పండుదొర, రమణ, సచివాలయ కన్వీనర్లు సాంబాబు, గర్రాజు, దైవసేవకులు కంటమయ్య, మోహన్‌రావు, రాంబాబు తదితరలు పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతికి కృషి



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చిన్నబాబు

గంగవరం : జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు డాక్టర్ నిడమర్తి చిన్నబాబు ఆధ్వర్యంలో ప్రపంచ మాదిగ దినోత్సవాన్ని మండలంలో నెల్లిపూడి పిడతమామిడి , రాజవరం గ్రామల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజవరం గ్రామంలో చిన్నబాబు కేక్ కటింగ్ చేసి ప్రపంచ మాదిగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ సమితి తరపున మాదిగల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉప అధ్యక్షులు అనిల్ కుమార్, ఇన్నార్మ్ ఇంటర్నేషనల్ అల్లూరి జిల్లా ప్రెసిడెంట్ మునలయ్య .గోకవరం ఎమ్మార్పీఎస్ కార్యదర్శి దేవరపల్లి వీరబాబు, జీఎం పాలెం పంచాయితీ మాజీ ఉపసర్పంచ్ నిడమర్తి సుజాత, లక్ష్మి, బాపిరాజు పాల్గొన్నారు.

ఆలస్యంగా వరి కోతలు

రాజవొమ్మంగి: రంపచోడవరం డివిజన్‌లో ఖరీఫ్ వరి కోతలు మందకొడిగా సాగుతున్నాయి. సరిగా పంట పక్వానికి వచ్చి కోతలు మొదలయ్యే సమయానికి (డిసెంబర్ 4 నుంచి 6వ తేదీలలో) మిచాంగ్ తుఫాను విజృంభించి రైతులు కోలుకోలేని దెబ్బ తీసింది. పొలాల్లోని పడిపోయిన పనలు , దుబ్బులు సేకరించేందుకు అధిక సంఖ్యలో కూలీలను ఏర్పాటుచేసుకుంటున్నారు. ఎకరా కోతకు రూ. 3,600 వ్యయానికి బదు లు రెట్టింపు వెచ్చించా ల్సి వస్తుండటంతో రైతులు ఖర్చులు పెరిగి పోయాయని తలలు పట్టుకొంటున్నారు. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు సుమారు 50వేల హెక్టార్లలో వరి నాటారు. కాగా తుఫాను కారణంగా సుమారు 5 వేల హెక్టార్లలో పంట నీటి మునిగినట్లు (ఇనం డేషన్) ప్రాథమిక అంచనా వేసినట్టు జిల్లా వ్యవసాయాధికారి నంద్ తెలిపారు. జిల్లా వ్యా ప్తంగా 1400 మెట్రిక్ టన్నులకుపై ధాన్యం సేకరించినట్టు సివిల్ సప్లయ్స్ డీఎం గణేశ్‌కుమార్ తెలిపారు. జిల్లాలో 46 ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది కొనుగోలు లక్ష్యం 30వేల మెట్రిక్ టన్నులు కాగా రంపచోడవరం, చింతూరు డివిజన్లలో ఇంకా కోతలు జరుగుతున్నాయన్నారు. కొనుగోలు లక్ష్యం పూర్తి చేస్తామన్నారు.